రాగం: ఖరహరప్రియ

తాళం: ఆది

నిత్యపూజలివివో నేరిచిన నోహో
ప్రత్యక్షమైనట్టి పరమాత్మునికీ

1. తనువే గుడియట తలయే శిఖరమట
పెనుహృదయమే హరిపీఠమట
కనుగొన చూపులే ఘనదీపములట
తనలోపలి అంతర్యామికిని

2. పలుకే మంత్రమట పాదైననాలికే
కలకలమను పిడిఘంటయట
నలువైనరుచులే నైవేద్యములట
తలపులోపలనున్న దైవమునకు

౩. గమనచేష్టలే యంగరంగ గతియట
తిమిగలజీవుడె దాసుడట
అమరినవూర్పులె ఆలవట్టములట
క్రమముతో శ్రీవేంకటరాయనికిని